8 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్‌రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 13 | శుక్రవారము : నెల్లూరు : 13—2—42 | సంచిక 7

# యుద్ధం

సింగపూరుమీదదాడి - డచ్చిదీవుల నిస్సహాయము - ఆస్ట్రేలియా భయము - లిబియా తిరోగమనము - రష్యను ప్రతిఘటనలు - జంగేషేక్ ఇండియా యాత్ర.

## సింగపూరు:

పసిఫిక్‌లో యుద్ధం ప్రారంభమైన రెండు నెలలకు 8-2-42 తేదిన జపాన్ సేనలు, మలయాలోని జోహారును పూర్తిచేసుకొని సింగపూరు వామకోవితుండే, పాల్ గురుబిన్ దీవిలో కాలు పెట్టినారు. ఆనాడురాత్రే సింగపూరులో వాయువ్యదిశను రాత్రి కారుచీకట్లలో, తమసేనలను పాయోధనముగా దింపినారు. 8 తేది మొదలు సింగపూరునుండి జహోరుజలసంధిమీద జరుగుచుండు భయంకర సంకులసమరము వర్ణనాతీతమైనది. ఈ సింగపూరులోనుండే 7 లక్షలప్రజలూ 30 వేల సేనలూ మూర్తీభవించిన తాండవమున్రునివలె పోరుచుండినను, అంగబలమూ, ఆయుధ బలమూ, స్థానబలమూ గల జపానువారి ఒత్తిడి తీవ్రంగనే ఉన్నది. విమానదాడులు, శతఘ్నిగోళములు, బ్రిటిషు దళములకు ఊపిరి ఆడనివ్వుటలేదు. శత్రుబలమింతయని ఇంకను తెలియలేదు. క్రాంజీలా మీలమధ్య 5000 అడుగుల ప్రదేశం ఆక్రమించిరి. పసిఫిక్ దేశములన్నియును సింగపూరు భవితవ్యము గురించి ఆతురపడుటలో వింతలేదు.

సింగపూరుపోతే పసిఫిక్ వ్యూహమంతా తారుమారుకావచ్చు. డచ్చిదీవులు దుర్బలములైనవి. హిందూ మహాసముద్రంలో జపాన్ నౌకావిహారం విచ్చలవిడి పోతుంది. బర్మారోడ్డుకు అపాయం. అసలు బర్మాకుకూడా ముప్పే.

ఈవారంలో డచ్చిఇండియా దీవులమీదకూడా శత్రు విమానదాడులు తీవ్రంగా జరుగుతున్నవి. సుమత్రా, జావా, బోర్నియో, సిలబిస్ వగైరా అనేకద్వీపములలో జపాను యథేచ్ఛా విహారం చేస్తుంది. ఆస్ట్రేలియా ఉత్తరభాగంలో వుండే డార్విన్ అగ్రం అపాయస్థితిలో వుందనీ, ఆస్ట్రేలియా ఉత్తరభాగమంతా బ్లాకౌట్ చేయించారు. మెకాసర్ జలసంధిలో అమెరికా నౌకలు తీవ్రప్రతిఘటనసాగిస్తున్నవి. ఫిలిప్పయినుదీవులలో అమెరికా సేనాని ఘోర పోరాటం సాగిస్తూ తమ జాతీయ గౌరవాన్ని ఇంకా కాపాడుచున్నాడు.

## బర్మా:

ఒకవంక డచ్చిదీవులను కబళిస్తూ, మరో వంక బర్మాను వశపరచుకొనుటకు జపాను సంకల్పంగావుంది. రంగూన్‌మీద విమానదాడులు జరుపుతూ, మౌల్మేన్ రేవును వశపరచుకొన్నది. థాయిలాండు ఉత్తరంగానుండే సాల్విన్ నదిని దాటి మాండలే రేవును స్వాధీనపరచుకొనుటకు యీ తాలంలో ప్రయత్నాలు జరుగుచున్నవి. ఇది సఫలమే ఐతే, చీనా బర్మారోడ్డు మూయబడి, చీనాకు రెక్కలు విరిచినట్లగును. గనుక, దానిని శత్రువశము గాకుండునట్లు చేయుటకు మిత్రవర్గము వారు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. చీనా సర్వసేనాని చాంగ్‌కేషేక్ ఇండియాకు వచ్చుటకు ను అదే కారణంగానుండవచ్చును. భారతవర్షక్షేమానికి రంగూను ఎంత ప్రాముఖ్యమైనదో ఇందువల్ల తెలుస్తుంది. బ్రిటిషు అమెరికన్ అధికారులు "ముందు హిట్లరు, తర్వాత పసిఫిక్కు" నిజమే అయితే, పరిస్థితులెలాగున పరిణమిస్తవో మనకు వూహాసాధ్యము.

## లిబియా:

లిబియా సంరక్షణార్థం పసిఫిక్కును వదలి వెయ్యవలసివచ్చిందని బ్రిటిషుమంత్రులు చెప్పిన సమాధానం అంతగా వచ్చడంలేదు. బ్రిటిషుసేనలు డెర్నారేవునుకూడా వదలి దినమునకు 25 మైళ్ళ వంతున తిరోగమనం చేస్తున్నారు. ఈజిప్టులో చేరుకొనువరకు మధ్య నిల్చుటకువీలులేదు. అయితే బ్రిటిషు తిరోగమనానికీ, జర్మన్ పురోగమనానికీ మనకు తెలియని అనేక కారణాలుండవచ్చును.

## ఈజిప్టు:

ఈసమయంలోనే యీజిప్టులో గవర్నమెంటు మారడం మరింత కల్లోల కారణం ఔతుంది. ఇండియాలో కాంగ్రెసుపార్టీ ఉన్నట్లు ఇచట వాఫ్డిస్టులున్నారు. వారి నాయకుడు నహాస్‌పాషా. ఇతడు అతి తీవ్రవాది. గాంధీజీ వలెనే, అతడు బ్రిటనుకు సహకారం చేయాలి అంటాడు. గాని, జాతీయగౌరవం లోటు పడరాదని అతనికోర్కె. ఇప్పుడు పార్లమెంటులో అతనిపార్టీ తక్కువున్నది. నహాస్‌పాషా అధికారం స్వీకరిస్తూ, కొత్తయెన్నికలు జరపాలిఅని ప్రకటించాడు. అప్పుడు తనపక్షం హెచ్చువస్తుందని నమ్మకం. వాఫడ్ పక్షమువారికే అధికారం వహిస్తే ఈజిప్టులో బలీయమైన జాతీయపక్షం అధికారానికి వస్తుంది.



స్మాలెన్స్కు రంగంలో రష్యాచే ధ్వంసం కాబడిన జర్మన్ టాంకులు.

## రష్యా రంగం:

రష్యనురంగంలో నాజీ తిరోగమనం సాగుతూంది. రోజూ అనేక గ్రామములు రష్యనుల వశమగుచున్నవి. తమసైన్యం ఇకమీద వెనుకకు మరలరాదని హిట్లరు అనుశాసనం గావించినట్లు ప్రకటించారు.

రష్యా ఉత్తరంలో మార్చినెల మధ్యమమున మంచులు కరగును. దక్షిణమున డానెట్సుప్రాంతములో ఇప్పటికే మంచుకరిగిపోయి, నేల గట్టిపడుచున్నది. త్వరలోనే కాకాసస్ నూనెకనుల మీద బ్రహ్మాండమైనదాడి సాగగలదనీ, నాజీ పునర్విజృంభణం త్వరలోజరుగగలదనీ, వూహిస్తు దానికి రష్యా సిద్ధపడుచున్నది.

## మిత్రమండలివారి దూరదృష్టి:

యీ మిత్రమండలి ఏకనాయకత్వం క్రింద వ్యవహారించడానికి ప్రయత్నించడం ఒక శుభ చిహ్నం. అమెరికా - ఇంగ్లాండులమధ్య సామరస్యం కుదిరినది. సంయుక్త సేనా నాయకమండలి వాషింక్టన్‌లోనుండి పనిచేయుచుండును. పసిఫిక్ రంగానికికూడా ఒకసంఘం ఏర్పడితుంది. దానిని ఆస్ట్రేలియా - న్యూజిలెండు - ఆంగ్ల ప్రతినిధులు నడుపుదురు.

## చీనా:

చీనా సర్వసేనాని చాంగ్‌కేషేక్ సతీసమేతంగా నేడు భారతవర్షానికి వచ్చినాడు. ఈ సందర్శనం యిప్పుడే భారతవర్ష క్లిష్టసమయంలో జరుగుతుందో. సైనికవ్యూహ నిర్మాణానికేగానుండా, భారతరాజకీయ భవిష్యత్తును నిర్ణయించే పథకము దీనిమూలమున ఏర్పడగలదేమో చూడాలి. మహాత్ముల్లో యెన్నిరో ఈ దినములలో అతిముఖ్యముగ జరుగుచున్నవి. భారతసమస్య మాత్రమంతే దుష్టమైనదా?

---

కడపటివార్తలు

సింగపూరులో ప్రవేశించామని జపాను ప్రకటించింది.

*

బర్మాలో హార్టన్ రేవు శత్రువశమైంది?

*

ఎ. బి. పి. డి. రాజ్యాల నౌకాధికారి అడ్మిరల్ హార్టు తనపదవికి రాజీనామా ఇచ్చాడు.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్ (హెడ్ ఆఫీసు, మచిలీపట్నం.)

బ్రాంచి — నెల్లూరు.

నెల్లూరులో శ్రీ ఆమంచర్ల కృష్ణరావుపంతులవారి యింట్లో 17—12—41 తేదిన బ్రాంచి స్థాపింపబడినది.

కర్రెంటు, ఫిక్స్డ్, సేవింగ్సు కాల్ డిపాజిట్లు మొదలగునవి తీసుకొనబడును. అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

వివరములకు: యస్. యస్. మాధవరావు బి. ఎ.
ఏజెంటు.

# విను - వినకపో

## మృగముల జీవితం.

| | | |
|---|---|---|
| ఎలుగుబంటు | 50 | ఏండ్లు |
| ఒంటె | 35 | ,, |
| పిల్లి | 25 | ,, |
| కుక్క | 15 | ,, |
| ఏనుగు | 80 | ,, |
| మేక | 15 | ,, |
| గాడిద | 25-50 | ,, |
| కుందేలు | 12 | ,, |
| గుఱ్ఱం | 35 | ,, |
| సింహం | 50 | ,, |
| ఎలుక | 4 | ,, |
| పాము | 10 | ,, |
| పులి | 20 | ,, |
| తాబేలు | 150 | ,, |

*

## తెలుసుకోవలసినవి.

| | | |
|---|---|---|
| ప్రపంచ విస్తీర్ణము | 196,950,000 | చ॥ మైళ్లు |
| నీరు ,, | 139,440,000 | ,, |
| భూమి ,, | 57,510,000 | ,, |
| ఉత్తర ధృవంనుండి దక్షిణ ధృవంవరకు | 78,99,893 | ,, |

*

## ప్రపంచంలో వివిధమతస్థులసంఖ్య.

| | కోట్లు | లక్షలు |
|---|---|---|
| క్రైస్తవులు | 19 | 22 |
| ,, ప్రొటెస్టంట్లు | 20 | 69 |
| ,, రోమన్ క్యాథలిక్కులు | 33 | 15 |
| ,, అర్థడాక్సుక్యాథలిక్కులు | 14 | 40 |
| ,, కోప్టిక్ క్రైస్తవులు | 1 | ... |
| జ్యూలు | 1 | 60 |
| మహమ్మదీయులు | 24 | 90 |
| బౌద్ధులు | 15 | 2 |
| హిందువులు | 27 | ... |
| కన్ఫ్యూషియస్సు (చీనా) | 35 | 06 |
| షింటోయి (జపాను) | 2 | 25 |

## నెల్లూరుమండల కవులు

ఉపాధ్యాయ సండికపరిషత్తు యాజమాన్యమున 7-2-42 తేదిన నెల్లూరుపురిమందిరమున శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి గారి యాజమాన్యమున సభజరిగి నెల్లూరు మండలములో ఇప్పటికి తెలిసినంతవరకూ పద్యకవులు, గద్యకవులు, యక్షగానకవులు, వీరిజీవితములు, గ్రంధములు వివరములు సేకరించి కవి జీవితములు ప్రకటించవలెనని తీర్మానించిరి. నెల్లూరు మండలములో ఒంగోలు తాలూకాకూడా చేరవలసినట్లు తీర్మానించిరి.

## ఎండోమెంటు బోర్డు

కొంతకాలంగా ఎండోమెంటు బోర్డు దేవాలయాలలో మతప్రబోధము జరుగు ఏర్పాట్లు చేస్తున్నారు ఉత్సవములలో మత ఉపన్యాసము లిప్పుట, దేవాలయాలలో మంత్రోచ్ఛరణ చేయుట, స్థానిక దేవాలయచరిత్రలు వ్రాయించుట, దేవాలయముల శిల్పములు పత్రికాలను ప్రచురించుట అవసరమని ధర్మకర్తలను ప్రోత్సహించినట్లు తెలియవచ్చుచున్నది. అట్టి పనులకు పరిశ్రమ ద్రవ్యసహాయముగా ఏర్పాట్లు చేయబడుచున్నవి. ఆగమములందును, శిల్పమందును ప్రజ్ఞగలవారు బోర్డువారు తగినఏర్పాట్లు చేయుచున్నారు.

## నెల్లూరు గలాటాలు

—●—

### కేసులు

నల్లజండాలు, పులికేషాలు కేసులలో స్పెషలు మేజస్ట్రేటుగారి తీర్పులమీద సూమారు సబ్ కలెక్టరుకోర్టులో అపీలు చేయబడినవి.

*

బరిసెలు, పట్టాకత్తులు, వగైరా కలిగి వుండిరని నవాబుపేట పోలీసువారు కనుపూరు సుబ్బరామయ్య, రావు సుబ్బరామయ్య, కేరుగు రామయ్య గార్లమీద పెట్టిన నిషేధమును స్పెషల్ మేజస్ట్రేటుగారు తోసివేసిరి.

*

పెనుబోలు సుబ్బరామయ్య మరి 9 మంది మీద పెట్టబడిన కేసులో షేక్ హుసేన్ భార్య, చిలకల లక్ష్మమ్మ, డాక్టరు సూర్యనారాయణ గార్ల సాక్ష్యం పూర్తిఅయినది.

*

బొమ్మా శేషురెడ్డి వగైరా మైనరుబాలురు నల్లజండాల కేసులలో ముద్దాయిలు మైనర్లని పూచీతీసుకొని వదలబడిరి.

—

## నగలు దొంగతనము

—

నవాబుపేట వాస్తవ్యులు పాకా పుల్లమ్మ, పల్లిపాటి చామాలమ్మ, పల్లేపాటి శంకరయ్య అనువారికి కుప్పిగింజలతో కలిపిన విషమును కలిపి పెట్టబడినట్లునూ, వారు మైకముతో పడియుండగా, వారియింట్లో రు. 800-0-0 లు విలువగల నగలు దొంగతనము పోయెననియూ రిపోర్టు చెయ్యబడెను.

పొదలకూరివద్ద గొట్లపాలెంలో వడ్లమూడి లక్ష్మమ్మ అనునామెను కానిస్టేబిల్సు H. C. 202 న్ను P. C. 780 న్ను, అరెస్టుచేసిరి. నగలన్నియును దొరికినవి. పోలీసులు కేసును విచారిస్తున్నారు. —ఒ. వి.

—

## యుద్ధము - ఇండియా

—

### కాగితము

ఇండియాలో ఏటా ఖర్చయ్యే కాగితము (అన్నిరకములు) 120,000టన్నులు. ఇండియాలో తయారయ్యేది 100,000 టన్నులు. దిగుమతి పూజ్యం. ఈకాగితంలో 1/8 వంతు గవర్నమెంటుకే ఖర్చగుతుంది.

### గవర్నమెంటు పేపరు స్టేషనరీఖర్చు.

| | |
|---|---|
| 1939-40 | రు 61,83,000 |
| 40-41 | ,, 74,73,000 |
| 41-42 | ,, 1,77,49,000 |

—

### దిగుమతులు.

| | |
|---|---|
| యుద్ధం మొదటిసం॥ దిగుమతులు | రు. 1,81,35,00,000 |
| యుద్ధం రెండవ సం॥ | రు 1,75,15,00,000 |

*

యుద్ధమునకు కావలసిన యంత్రసామగ్రి రైల్వే షాపులలో ముఖ్యముగా తయారౌతూంది. 13,000 నిపుణులైన పనివాండ్రు పనిచేయుచున్నారు. ఒకసంవత్సరంలోగా 1,80,000 టన్నుల ఉక్కుతో పనులు జరిగినవి.

*

యుద్ధమునకు అన్నిరకాల వస్తువులు 50,000 రకములుండిరి. వీనిలో భారతదేశము తనకు కావలసినవి తయారుచేసుకొని 37,500 రకములు బైట పంపుచున్నది.

*

భారతసైన్యంలో యుద్ధమునకుముందు 5000 కార్లు వగైరా బండ్లుఉండేవి ఇప్పుడు 60,000 అయినది.

*

నెల 1-కి భారతదేశమునుండి సైన్యానికి 8,000,000 ఉడుపులు పంపబడుచున్నవి.

ఉడుపులు సప్లైగా 11 ఫ్యాక్టరీలు గలవు 400 రకముల కుట్టుపని జరుగుతూవుంది. యూనిఫారాలను తయారుచేయుటకుగా 55000 దర్జీలు పనిచేస్తున్నారు.

—


నమ్మకమైన

నగల దుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, క్రొత్తరకాలు.

★ వీటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు :: నెల్లూరు.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

7 రూపాయలకు

కథలు - కావ్యములు - కోశలు

● నవలలు - నాటకములు ●

అన్నిగ్రంథములు ఆధునికములే!

వెస్టువార్డ్సు ● కంపెనీ ● మద్రాసు

పుస్తకములు 24

అమృతాంజనంవారి

తామర మందు

సకల విధములైన చర్మ వ్యాధులను

రెండేపూతలతో

నిర్మూలము చేయును

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు, బొంబాయి

RINGWORM OINTMENT AMRUTANJAN Ltd. BOMBAY, MADRAS, CALCUTTA

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చప్పి, తిమ్మిర్లకు త్వరలో గ్యారంటీగ కుదుర్చును. శ్రీ కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. యింతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్టు రూ. 6-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య.

డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు

కాకర్లవారివీధి, నెల్లూరు.


## NELLORE MUNICIPALITY

### నోటీసు

"1942-43 సంవత్సరమునకు పణతులవారివీధిలోని కూరగాయల మార్కెట్టు, బండ్లదొడ్ల పేటవద్ద రుసుములు వసూలుచేయు హక్కు తే 9-3-42 ది సోమవారము సాయంత్రం 4, 4-30 ఘంటలకు మునిసిపల్ ఆఫీసుముద్ద యేలంవేయబడును. యేలం షరత్తులు మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో వచ్చి చూచుకొనవచ్చును."

Nellore Municipal Office, Dated 9—2—42.

Sanjiva Talava[...]
Commissioner.

# సింగపూర్ - దీవుల చరిత్ర

## సింగపూర్

సింగపూరు నేటిప్రపంచయుద్ధంలో పసిఫిక్ రంగమునందు ప్రధానస్థానాన్ని వహించింది. ఈ దీవి భావికాలమీద జపాన్ సామ్రాజ్యముయొక్కయు, బ్రిటిష్ సామ్రాజ్యముయొక్కయు చరిత్ర ఆధారపడుతుంది.

ఈ ద్వీపము మలయాలో, జహోరునకు దక్షిణమునందు నౌకానాశ్రయము. దీని వైశాల్యము 260 చ॥ మై॥ తూర్పు పడమరలుగా 28 మైళ్లు ఉత్తర దక్షిణంగా 14 మైళ్లు నిడివిగలిగి దీర్ఘ చతురస్రంగా వుంటుంది. మలయాచరిత్రలో దీని స్థాపకుడు సంగ్ నీల ఉత్తమ అనువాడనీ, అతడు 1160 లో సుమత్రాలోని పాలెంబాంగ్ నుండి కొందరు మలయాజాతివారితో వచ్చి ఇచట చేరు కొనెనంటారు. యితడు అలెగ్జాండరు సంతతివాడని మహమ్మదీయ చరిత్రకారులంటారు. ఈ సంగ్ నీల ఉత్తమ ఇచట దిగడముతో నొక సింహాన్ని చూచాడనీ అందుచేత దానికి సింహపురమని పేరు పెట్టినాడని స్థానిక చరిత్రలో వుంది. యిచట ద్రావిడులు ఆ పేరులుగలరు. వారిని ఆచటి వారు క్లింగ్ లంటారు. వీరు కళింగులని కొందరు తలంతురు.

ఈ దీవి 1819 లో బ్రిటిషువారిదైంది. దీనిని సంపాదించినవాడు సర్ స్టాంఫర్డురాఫిల్సు అను వాడు. అప్పుడచట ఉండేవారు. సింగపూరునకును జొహోరునకును మధ్య 6 ఫర్లాంగుల వెడల్పుగల జలసంధిఉంది. ఈ జలసంధిమీద నొక వంతెన ఉంది. 1903 లో జోహోరునుండి సింగపూరుకు 15 మైళ్లు రైలుబాట నిర్మించారు. జోహోరు నుండి సింగపూరుకు నీటిసప్లయి కావాలి.

ఈద్వీపంలో బ్రిటిషువారు బలీయమైన నౌకాస్థావాలను నిర్మించారు. ఇచట రెండు డాకులున్నవి. ఒకటి ఫ్లొటింగుడాకు. దీనిపొడుగు 900 అడుగులు. వెడల్పు 200 అడుగులు. దీని క్రింద 60,000 ప్రజలుండే దానికి స్థళంవుంది. ఎంత పెద్ద యుద్ధనావనైనా ఇది లేవనెత్తుతుంది. ఈడాకును ఇంగ్లాండులో నిర్మించి, విడదీసి, 10 వేల మైళ్లు తెచ్చి ఇచట బిగించారు.

ఇదిగాక గ్రేవింగ్ డాక్ అని ఇంకొకటి ఉంది. దానిని 10 లక్షలు వెచ్చించి నిర్మించారు. 5 లక్షల ఘ॥ అడుగుల కాంక్రీట్ దానికి ఉపయోగించారు. దానిలో 680,00,000 గాలనుల నీరు ఉంటుంది, ఫ్లోటింగు డాకువలె దీనిని ఒక చోటినుండి ఒకచోటికి తీసికొనిపోవుటకు వీలులేదు. ఎంతటి స్టీమర్లయినను రిపేరుచేయుటకిచట మెషిను షాపులు, గిడ్డంగులు, క్రేనులు ఉన్నవి.

ఇచట శాంతిసమయంలో 7000 సైన్యమూ, 4 విమానాశ్రయాలు, 40 విమానాలు ఉండేవి. ఇచట 100 లక్షల టన్నుల చమురులు నిలువచేసి ఉంచెను. అగ్నిప్రమాదం జరగకుండా దానిమీద ఎత్తైన ప్రాకారాలు నిర్మించారు. భూగర్భంలో ఆయుధాగారాలున్నవి.

జోహోరు జలసంధి అగాధమైంది. 36 అడుగుల లోతు, 6 ఫర్లాంగులు వెడల్పు గలిగినది.

ఈద్వీపంలో ప్రకృతి సౌందర్యం అంతగా లేదు. కొబ్బరిచెట్లు, అనాసతోటలు విస్తారంగా వుంటవి. భూమధ్యరేఖకు దగ్గరవినా, సంవత్సరం పొడుగునా వర్షాలు కురుస్తుంటవి. ఆచటి ప్రజలు దినానికి 10 మిలియనుల గాలనుల నీటిని వాడుదురు. అచట చూడదగిన దృశ్యాలులేవు. గత శతాబ్దంలో సయాం రాజు అచటికి చూడవచ్చి బహూకరించిన ఏనుగు కంచువిగ్రహంవుంది.

## జోహోర్

పసిఫిక్ యుద్ధంలో నేడు జపాను వశమైన జొహోరుదేశముయొక్క కొన్ని వివరములు. ఈ దేశం మలయాలో దక్షిణంగావుంది. దీని వైశాల్యం 9000 చ॥ మైళ్లు. దీని ఉత్తరంగా పహాంగ్, నెగ్రిసెంబిలన్, మలాకాదేశాలున్నవి. దక్షిణంగాసింగపూరునువిడదీయు జోహోరుజలసంధివుంది. ఈప్రదేశంలో అడవులు యెక్కువ. 4000 అడుగుల యెత్తుగల కొండలు రెండున్నవి. మూర్, ఎన్డా, జోహోర్ అను మూడు నదులు గలవు. ఇచట లోహసంపద ఉపయోగానికి తేబడలేదు. తగరపుపరిశ్రమ కొద్దిగావుంది. మిరియాలు, సబ్బుబియ్యము, రబ్బరు విరివిగా దొరుకును, ఇనపగనులు గలవుగానీ, బొగ్గుగనులు లేనందున పరిశ్రమలు సాగడంలేదు.

ఇచట జనాభా 3 లక్షలు గలరు. వీరిలో $2\frac{1}{2}$ లక్ష చీనావారు. ఇచటి వర్తకమంతా చీనావారిదే. ఇచట వర్తకస్థానమును రాజధానియును జొహోర్ భారు నగరం. దీని జనసంఖ్య 30,000. జోహోర్ భారుకును సింగపూరునకును మధ్యగల భూమికి వుడ్ ల్యాండ్సు అంటారు. సింగపూరు ప్రజలు ప్రతిఆదివారమూ జోహోర్ భారూకు వచ్చి జూదమాడుతుంటారు.

ఇదియొక స్వతంత్ర్యరాజ్యం. దీని ప్రభువు పేరు ఇబ్రహీం. వయస్సు 68. ఇతడు 1895 సంవత్సరము 7 న పట్టభద్రుడైనాడు. ఇతడు రాజ్య పాలనంలో అతిశ్రద్ధతీసుకునేవాడు. వీరి అంతఃపురము పేరు మల్దాక్ ఇస్తానా. అబుబకర్ అను మసీదు అచట చూడతగినది.

ప్రస్తుతం జోహోర్ జపానీయుల అధీనంలో వుంది. రాజును, రాణియును, శత్రువులకు భయపడి పారిపోలేదు. తమప్రజలతోపాటు తాముకు కష్టపడగలమని జోహోరులోనే నిలిచిపోయి జపానువారి వశమైయున్నారు.

## డచ్చి తూర్పిండియా ద్వీపములు

డచ్చిఇండియా దీవులంటే సాధారణంగా సుమాత్రా, జావా, బోర్నియో, అని అనుకుంటాము. ఇవి 3000 దీవిగడ్డల సమూహం. ఉత్తరం సుమత్రాదీవి మొదలు దక్షిణం న్యూగినీవరకు 3000 మైళ్లు. వీటి వైశాల్యం 7,35,000 చ॥ మైళ్లుంది. వీనిలో బోర్నియో, న్యూగినీలు పెద్దవి. జనసంచారంలేని ఘోరారణ్యాలెన్నో ఇంకా వున్నవి.

ఇచట పెట్రోలుగనులు విపరీతము. రబ్బరు కూడా ఉత్పత్తిఅగుచున్నది.

ఇచటిభూమి "అల్లా"ది. దీనిని అమ్మకూడదు. దానం చెయ్యరాదు. ఇచటనుండి ఏటేటా 45 కోట్ల రూపాయిలు హాలెండుకు వెళ్లుతుండేది.

బోర్నియోలో "శారవాక్" ఒకభాగము. దీనిప్రభువు తెల్లవాడు. ఇది ప్రస్తుతం జపాను వశమైంది. ఇది ఇంగ్లండంత పెద్దది.

---

ఇంతవరకు సైటునుండి వచ్చుచుండిన వనమూలికలలో 300 మనదేశంలోనే ఇపుడు ఉత్పత్తి అగుచున్నవి.

# వేలము ప్రకటన

నెల్లూరుజిల్లా కావలితాలూకా కావలిగ్రామములోని బోర్డుహయ్యరు ఎలిమెంటరీ బాలురపాఠశాల భవనములున్న (స్థలము, [illegible]) సదరు భవనమువద్ద తే 16—2—42 ది ఉదయము 10 గంటలకు నెల్లూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటువారివలన వేలము వేయబడును.

ఇందునుగురించిన వివరములు నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసులోగాని, జిల్లాబోర్డు ఇంజనీయరుఆఫీసులోగాని, లేక కావలి లోకల్ ఫండు ఓవరుసీయరు ఆఫీసులోగాని తెలుసుకొనవచ్చును. యీ విషయమై నెల్లూరు జిల్లాగజటులో కూడ ప్రకటించబడినది.

నెల్లూరు జిల్లాబోర్డుఆఫీసు 7—2—42

వి. కోదండరామరెడ్డి, నెల్లూరుజిల్లాబోర్డు ప్రెసిడెంటు.


కొనేటప్పుడు ప్రేదు [illegible] మార్కు గమనింపుడు జామ్‌బాక్ ఆయిల్

వివిధరకముల నొప్పులకును, బాధలకును. అన్నిచోట్ల అమ్మబడును.

అమర్‌చెంద్ శోభాచెంద్ P.T. మదరాసు.

ఉత్సాహ ఉల్లాసములతో



జీవితానంద డోలికల నూగులాడ

లోధ్ర

స్త్రీల గర్భాశయరోగ నివారిణి

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాసు.

తెలుగుజిల్లాలకు ఏజెంట్లు: సీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.


# కూలివారు కావలెను

కమ్మరాయిని త్రవ్వుటకు రెండువేలమంది కూలివారు కావలెను. మగవారికి రోజుకు తొమ్మిది అణాలు. ఆడవారికి రోజుకు నాలుగు అణాలు, పిల్లలకు రోజుకు మూడు అణాలు. పని చేయుటకు గడ్డపలుగు పార, కొడవలి, మట్టితట్ట వుండవలెను. ఇప్పటినుండి తొమ్మిది నెలలు పనివుండును. ప్రయాణములు ఉచితము. [illegible] జనులుకేరి రావచ్చును. [illegible] కూడా యియ్యబడును. పనిచేయు స్థలము: నెల్లూరుజిల్లా, సూళ్లూరుపేటకు [illegible]గా 7 మైళ్ల దూరముగానున్న అటకానితిప్ప గ్రామము.

వివరములకు:—డాక్టరు అమ్మృతం కోటయ్యనాయుడు,

అటకానితిప్ప, సూళ్లూరుపేటపోష్టు, నెల్లూరుజిల్లా.

సారధివారి— అద్భుత చారిత్రక చిత్రము

# మార్చి 17 విడుదల

# పత్ని

సారధి
రామబ్రహ్మం

వినండి

15-వ ఫిబ్రవరి ఉదయం 9 గంటలకు ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రం నుండి, సారధి నటీనటవర్గం "పత్ని" నాటకాన్ని బ్రాడ్ కాస్టుచేస్తారు. తప్పకవినండి.



*Chief Distributors:*
SARASWATI TALKIES Ltd.,
**Bezwada & Bangalore City.**

*For Madras, Tamilnad Burma & other Overseas:*
South Indian Pictures, MADRAS.


Printer, publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.